# షష్ఠాష్టకం

## సిహెచ్. వెంకటేశ్వర్లు

### ౧

'తెల్లవారిందండీ!

'అప్పుడే!

'అప్పుడేయేం. ఆరున్నర దాటింది!

'మన గడియారం 'టైం' తప్పు'

'అయితే లేవకుండా అట్టె పడుకుంటారా!

'ఎవరన్నారా మాట' ఇప్పటినుండి లేచేమి చెయ్యాలనే అనేది!

'ఈపూటన్నా కొస్త మార్కెటువైపు పోయి, యేదన్నా కూర తెస్తురుగాని'

'దొడ్లో తోటకూరేమన్నా, ఉందేమో చూడలేకపోయావు.'

'నాలురోజులనుండి దానితోనే సరిపోతున్నది. చప్పగా యేమన్నా రుచూపచా!?

'ఎండాకాలము. ఆకుకూరలు శ్రేష్ఠము'

'మంచివయితే మీకు వండిపెడతాలెండి కేమన్నా కూర తెద్దురూ!'

'ఇంట్లో ఉన్న యిద్దరికీ రెండు కూరలా? బాగానే ఉంది. వరుస!

'కూరలో పెద పొయ్యే దేమున్నదిలెండి మీరు రోజూ పేకాటకు, కాఫిహోటలికి తగలేసేదాంట్లో యెన్నోవంతు'

'ప్రొద్దున్నే తగాదాకు కూర్చున్నట్లున్నదే, ఇంకా కాఫీ భాండము కుంపటిపైనుండి దిగలేదా'

'దింపేందుకు మీకోస మెదురుచూస్తున్నదనుకొన్నారా యేమి. నే కాఫీ త్రాగటం గూడా అప్పుడే అయిపోయింది'

'అందుకేనా తీరిగ్గా రగడకు కూర్చున్నావు. ఈ ముప్పూట కాఫీలతో సంసారాలు సగము గుల్లవుతున్నవి:

'మీకెందుకంత నసూయ? ఇంట్లో చేసిన మీకు దిగదాయె? హోటలువాడే నీళ్ళిచ్చినా మీకమృతము!

'శనిపడితే యేడేండ్లు. నీవు పడితే పద్నాలుగేండ్లు'

'అందుకనే ముఖము కడుక్కొని త్వరగా మార్కెట్ కెళ్ళిరండి'

'మార్కెటుమాట మరచి పొయ్యేట్లు లేదే. ఏమి తెమ్మంటా వేమిటి?'

'తెచ్చేటందు కేమున్నది. బంగాళదుంప లొకవిశె, వంకాయ లొక అరవీసెపట్టుకరండి మరల నాల్గురోజుల దాక అటుపోవలసినపని ఉండదు.'

'ఏమికూర చేస్తా వేమిటి ?'

'నాలుగు ఉల్లిపాయలుతరిగి బంగాళదుంప వేపుడుచేస్తాను. నిన్న పిన్నిగారిచ్చిన మునగకాయల్లో నాలుగు మిగిలినట్లుంది. వాటితో పులుసు చేసి ఉల్లి తిరగమోత వేస్తాను.'

'శ్రాద్ధయోగ్యంగా ఉంది. ఏపూట ఉల్లిపాయలేందీ ముద్ద మ్రింగుడుపడదు. మళ్ళీ పుట్టింది బ్రాహ్మణపుట్టుక '

'ఒకసారి వాటి రుచిమూస్తే మీరువదులుతారా. అవిరాకుండా తీసివేసి కూరవేస్తాలెండి.'

### ౨

'ఇంకా వంటకాలేదా? పదిదాటింది.'

'కచ్చేరివేళంతా మించిపోతున్నదా? మీ పేకాట కచ్చేరి తెంపులేకుండా నడుస్తుంది గదా?'

'కచ్చేరికెళ్ళేవాళ్ళేనా వేళకు తిండి తినేది. మిగతావాళ్ళ కవసరములేదా'.

'ఆలస్యముచేస్తే దండించటానికి వాళ్ళకిపైన ఆఫీసరంటూ ఒకడుంటాడు. మీకేముంది.'

'మాకుమటుకు లేకేమి. వేళకు పోకపోతే బయట కూర్చోవలసి వస్తుంది.'

'చోద్యంగానే ఉంది. అక్కడ చేరే వాళ్ళంతా మీలాంటివాళ్ళే. తాతముత్తాతలు సంపాదించిన ఆస్తులు తరగతినటము, ఇండ్లలో పెళ్ళాలమీద సవారీచేయటము.'

'ఈ మాటల కేమి లే. ఇంతకు వంట యెంతవరకొచ్చింది.'

'—..................'

'ఇంకా కూర తరిగినట్లు లేదే.'

'పనిమనిషింకా రాలేదు.'

'అంట గిన్నెలు గూడ తోమలే దన్నమాట'.

'నిన్నటి చద్దన్నమింకా అట్లనే వుంది.'

'పొయ్యిగూడా అలికినట్లు లేదే'

'వేరే పనిమనిషి కోసము కబురుచేశా'

'ఇక అయితే యీరోజు నాలుగు వ్రేళ్ళు లోనికి పోయినట్లే'

'పోకేమి చేస్తవిలేండి. వేళకు కావాలంటే, కొస్త పనిమనిషిని కేకేసుకురండి. నిమిషములో వంటయిపోతుంది.'

### 3

'ఎదురింటి పిన్నిగారు క్రొత్తరకము గాజులు చేయించుకొన్నదండీ !'

'ఎదురింటివారు చేయించుకొంటే మనకేమి'.

'తెమ్మంటారేమోనని'.

'ఎందుకు.'

'చూస్తారేమోనని. నాకుగూడా అల్లాటి వయితే బాగుంటుందని'

'బాగానే ఉంటుంది. ఇప్పుడు డబ్బెక్కడిది ?'

'ఒకప్పుడెక్కడనుండి వసుంది'

'వచ్చినప్పుడే చేయించుకొనేది'

'మా నాన్న "పసుపు కుంకుమ" క్రింద నాకు వ్రాసిచ్చిన పొలంపై యేటా వచ్చే మక్తా యేమి చేస్తున్నట్లు.'

'ఏమి చేస్తున్నానా. ఇంట్లో ఖర్చులన్నిటికి డబ్బెక్కడనుండి వస్తున్నదనుకున్నావు'

'అవి రాకపోతేనో'

'అప్పటి సంగతి వేరు'

'ఎన్నాళ్ళనుండి మిమ్మల్నడగటము.'

'..................'

'పదేళ్ళలో మీరు నాకు చేయించినదేముంది. పుట్టినన్నాళ్ళకు పురుషుడు యజ్ఞము చేశాడన్నట్లు ఆ నాలుగు పేటల గొలుసొక్కటేగదా'

'అది లేనివాళ్ళు ప్రపంచములో యెందరున్నారు'

'లేరనికాదు'

'ఇప్పుడు నీవనేదేమిటి'

'అనటానికేముంది. తాము తినక ఒకరికి పెట్టని డబ్బు తకులబెట్టనా ! రేపేమన్నా కట్టుకపోతారా ?'

'ఆ సంగతి మీ నాన్ననడుగు.'

'మాట మాట్లాడితే అదొకటి తెలుసు మీకు'

'మీ కంతఉండి, నాకిచ్చిన కట్నమేముంది.'

# ★ షష్టాష్టకం ★

'మీరు చదివిన చదువుకు, ప్రయోజకత్వానికి ఆ కట్నము చాలులెండి'

'ఈ వేలకు వేలు కట్నాలు తీసుకునే వాళ్లు నాకన్న ప్రయోజకులా.'

'మామగారు ఆ కాస్త నేల సంపాదించి యివ్వకపోతే, తెలిసేది మీ ప్రయోజకత్వము.'

'తెలిసేదేముంది. నే నెవడి క్రింద గులాముగిరి చేయటము లేద నేకదా నీవు మాటి మాటికి యెత్తిపొడిచేది'

'ఉద్యోగము పురుషలక్షణమని చెప్పిన మన పెద్దలు చేతగాని దద్దమ్మలన్న మాట.'

'ఉద్యోగమంటె గులాము గిరిగాదు!'

'నిర్వ్యాపారత్వము కాపురుషగుణంబులలో లెక్కగట్టిన మన భారత కర్తలుగూడ పనికిమాలిన వాళ్ళేనా?'

'ఓ! యబ్బా! చాలవరకు పోయిందే!'

'పోదా మరి. తీగలాగితే పొదకదులుతుందంటారు.'

౪

'ఏమండీ! పండగింకా నాల్గురోజు లేయుంది.'

'అయితే యేమంటావు.'

'మీకంతా మరపే.'

'ఏమన్నా నేమిటి.'

'ఇప్పటి కెన్నిరోజుల నుండి అడిగేస్తున్నారు.'

'ఏమని?'

'పోయిన పండుగ కెట్లాగూ లేదు. ఈ పండుగకన్నా నేనడిగిన బెంగుళూరు సిల్కు చీర కొనరా.'

'అదిగూడా యిప్పుడే వచ్చింది కఅవులో అధికమాసంలాగ'

'సంవత్సరాది పండుగ కన్నది సంక్రాంతికిగూడ వాయిదా వేస్తే యెల్లాగండి.'

'.........'

'కొట్లోకి క్రొత్తరకము సిల్కు చీరలొచ్చినవటండీ.'

'ఉన్న చీరలు చాలవా.'

'ఎన్నున్న వని.'

'ఉన్నవి వాడుకుంటే సరిపోవూ?ఇప్పుడు డబ్బెక్కడిది.'

'డబ్బు వచ్చినప్పుడు పండుగ వస్తుందా'

'.........'

'ఒకముద్దు ముచ్చటేమన్నా ఉంటేగా. ఎవరిని చూచినా చిలకా గోరింకల్లాగుంటారు. మన కర్మిట్లాగాలింది.'

'అను అను. నీయిష్టమువచ్చిన ట్లను.'

'ఆనల్లరాతినంటే యెంతో, మిమ్మల్నన్నా అంతే'

'అయితే నేను నల్లరాతినన్నమాట.'

'అబ్బే లేదు. ఆ మాటలంటే నల్లరాతి కపచారము చేసినటు.'

'బాగానే ఉంది సరసము'

'సరసాలు మీలాంటివాళ్లతోనే.'

'ఎవరినో క్రొత్తరసికులను వెతుకుతున్నట్లున్నదే'

'ఆమాటకొస్తే ఇదివరుస'

'.........'

'సరస మంటే జ్ఞాపక మొచ్చింది. ముదుముచ్చట మామరిదికి తెలిసినట్లు మరెవ్వరికి తెలియవు.'

'ఆమరిదిని ఈవదినెగారు పొగడాలిసిందే.'

'పండుగకని వస్తే ఎంత సరదా పడతాడు. పోయిన దీపావళికి మా చెల్లెలితో బాటు, నాకు చీర రవిక తెచ్చి యేకంగా ఒకటే బలవంతము చేసి, కట్టుకున్నదాకా వదలలేదు.'

'ఇకచాల్లే. దండకమంతటితో ఆపితే బాగుంటుంది.'

'ఆపకేమి చేస్తాను. మీ చేతిలో చిక్కినప్పుడు. మొండివాడు రాజుకంటె బలవంతుడు.'

౫

'క్రొత్త సినిమా వచ్చినదటండీ.'

'ఊఁ'

'చాల బాగుందంటున్నారు'

'ఎవరు.'

'వెళ్ళి వచ్చినవారు.'

'అమ్మలక్కలంతానా.'

'వాళ్ళతో మన కేమిలెండి. ఈ రోజు పెందలకడనే మొదటాటకెళ్ళివద్దాము.'

'ఇంకానయము. ఇప్పుడే వచ్చి కూర్చోమనలా.'

'కాంచెము పెందలకడరండీ.'

'ఏమి సినిమాలు? పుణ్యమా పురుషార్థమా?'

'మీరుచేసే ప్రతిపని పుణ్యముకోసమే చేస్తున్నట్లు! ఇప్పటి కెంత పుణ్యము సంపాదించారు'

'పెద్ద గుమ్మడికాయంత'

'సంక్రాంతిపండుగ వరకు దాచిపెట్టుకోండి. ఏ బ్రాహ్మణునకైన దానము చేద్దురుగాని.'

'అవతల నా కరంటు పనుంది. చెప్పటమయిపోయిందా. కొదవేమన్నా యుందా.'

'ఏమంతర్జంటుపని. మండపముమీద చతుర్ముఖ పారాయణమేగదా'

'ఇకచాల్లే. ఎరవన్నా విన్నా నవ్వుతారు. ప్రొద్దు సమానము.'

'నవ్వేటట్లుగానే చేస్తున్నారు. ఒక ముదా ముచ్చటా'

'పోనీ. నీవు వెళ్ళిరా.'

'నే వెళ్లటానికేమిలెండి. మీరుగూడ వస్తార నేగదూ.'

'నాకు తీరదని చెప్పట మిది రెండోసారి'

'ఏమంత తీరని రాచకార్యము'

౬

'గాజులు చేయించటానికి డబ్బులేదంటిరిగదండీ'

'ఎక్కడిది.'

'మీనాక్షికి మొన్న పండుగకు సిల్కు చీర కొంటానికి డబ్బెక్కడనుండి వచ్చింది'

'నే కొన్నానని యెవరన్నారు'

'ఒకర నేదేముంది? లోకము కోడై కూస్తుంటేను. ఎవరినోరని కప్పెట్టగలము.

'లోకానికి కళ్ళు లేవు. గ్రుడ్డిది.'

'పిల్లి కళ్ళు మూసుకొని పాలు త్రాగుతూ యెవరు చూడ లేదనుకుంటుందట'


'నీతో అన్నవాళ్ళెవరు.'

'ఎందుకు రుజా చేస్తారా? అదే అందరితో చెబుతున్నదటగా'

'నే కొన్నాననా!'

'కొనండి. యింకెన్నాళ్ళని కొంటారు.

(55 వ పేజీ చూడండి)



# ఆంధ్రసేఫ్ కంపెనీ,

సరస్వతీ టాకీస్ రోడ్డు : విజయవాడ-1.

★

మా వద్ద ఫైర్ ప్రూఫ్, నాన్ ఫైర్ ప్రూఫ్ ఇనుప పెట్టెలు, ఉక్కు బీరువాలు, క్యాషు బాక్సులు, మరియూ ఆఫీసు ర్యాకులు సరసమైన ధరలకు లభించును. ఆర్డరుపై ప్రత్యేక పనులు తయారు చేయగలము. వివరములకు వ్రాయండి.

'NVKR-VJA'

# ‘షష్టాష్టకం’

(34-వ పేజీ తరువాయి)

ఆ కొప్ప ఫలభాండ విసర్జన అయ్యే దాకా యిన్నాటలన్నా ఆడుతారు. తరువాత చిప్పదొప్పచేతికొస్తే తెలుస్తుంది!’

‘రావాలని కోరికా’

‘ఇట్లా చేస్తే రాకమానుతుందా’ వండంటి ఆటపాట, వరకరాలనూగాణి పాడుచేశారు గదా!

‘చేస్తే చేశానేమోలే. ఇదంతా మావాళ్ళ స్వార్థితము’

‘ఈ బ్రతుక్కుదొక గొప్పగా చెప్పకోవాలి. శ్రీ వారి స్వార్జితము వెంటులేదు. పిత్రార్జితమైతే పాడుచేయనున్నారా!’

‘అనటాని కెన్నైనా అనవచ్చు. నిజమో అబద్ధమో కొంతసేపు విచారించవక్కర్లా.’

‘విచారించినట్లేయుంది. నిజమూ డితే నిర్ధారణు.’

……………………

‘ఇంకెప్పుడు మీరు మంచి బుద్ధొచ్చేది. ఎవరికొపురమున్నా చూడముచ్చటవుతుంది’

‘ఎదుట మనిషి కనబడుతుంటే యిట్లాగా బాగుడు కంటే మంటుంది.

‘ఆ! అంటే మృత్యుదేవత, అందరికీ ప్రత్యక్షమవుతుంది. ఈ పాపిష్టి వానికి దావన్నారాదు.’

‘ఇప్పుడైతే ముత్తైదు మరణమే. అంతా కావలెనని కోరుకునేది అదే’

‘మీకంతా వేళాకోళంగా ఉన్నది’

‘ఉండదామరి. నీలివార్తలు నమ్మి నీవు పోరుపెడుతుంటే’

‘నిప్పు లేంది పొగరాదు’

‘మనము బాగుంటే చూడలేనివాళ్ళు చెప్పే మాటలు వినుటవల్లనే యీ రాద్ధాంతాలు.’

‘మనము బాగున్నదెప్పుడు’

‘ఆ సంగతి నీకు తెలియాలి’

## ౨

‘ఈ ఒక్క జాము అక్కడేఉండి రాకపోయినారా పాపము.’

‘ఎంత పైనుయిందనుకున్నా వేమిటి! నిద్ర ముంపున.’

‘నిద్ర ముంపంటారేంటి. ఒంటిగంట కావస్తుంటేను.’

‘ఇప్పుడే గదా పన్నెండు కొట్టింది.’

‘పన్నెండు గంటలదాకా బజార్లలో యేమి పెలక పెడుతున్నట్లు.’

‘ఎవరో స్నేహితులు మాట్లాడుతుంటే ఆలస్యమైంది’

‘పుంలింగాలా, స్త్రీలింగాలా’

‘అనుమానము పెనుభూతము’

‘ప్రత్యక్షంగా కనబడుతుంటే. మింకేటి కింకవాని కద్దమెందుకు’

‘మాటలైతే నేర్చావు’

‘ఇంతకు భోజనముచేసి వేస్తున్నా ఉంచా కళ్లుమూయక చూస్తున్నావి’

‘ఇప్పుడే గదా నీవు నిద్రలేచింది’

‘ఎంతసేపని కనిపెట్టుకొనుంటేది.’

‘ఆం ఆకలిగాలేదు’

‘మాటమారే మివ్వవద్దు లెండి’

‘పీటక్రింద పెడతాలె’

‘మెతుకులు లెక్కపెట్టుకున్నారే’

‘ఆకలిలేదంటి నిగా’

‘ఏమి విశేషము’

‘ఎవరో స్నేహితులతో కలసి హోటలు కైవు వెళ్లా’

‘ఇంట్లో తల్లిపాయల వాసన గిట్టకే, అక్కడ మీకెట్లా పడుస్తుంది!’

‘ఒక కాఫీ మాత్రమే’

‘కాఫీ త్రాగితేనే ఆకలిగా లేదా’

‘అదే కాఫీ మహాత్మ్యము’

‘ఆరోగ్యము పాడవు తుందండీ. ఇట్లా పరూన్నగుల్ల చేసుకుంటున్నారు.’

‘వాక్యవైరి కోసమున్నారను కొన్నావు’

## ౩

‘ఏమండీ! నిద్రా!’

‘………’

‘అప్పుడే సుఖనిద్ర కూడా పెడుతున్నట్లున్నారే?’

‘………’

‘నే చెప్పిందేమన్నా గ్రహించారా’

‘ఊ’

‘ఎన్నాళ్లని యిట్లా’

‘ఊ’

‘ఏమిటీ! ఊ, ఊ!’

‘ఊ’

‘అంగీకారమా, తిరస్కారమా’

‘ఇవ్! అబ్బ!’

‘………’

‘మాట్లాడరేమండీ’

‘ఏమిటీ అర్ధరాత్రి గోల. నిద్రపోనీరుండా’

‘ఇప్పటివరకు మీకొరకు కళ్లలో వత్తులు వేసుకొని కూర్చున్నానే’

‘………’

‘అమాత్రము సానుభూతన్నా లేదేమండీ. పలుకే బంగారమా’

‘………’

‘మీమార్గము నుండిమరలరా’

‘అదంత సులభమనుకున్నావా’

‘పట్టుదలుంటే సాధ్యము గానిదే ముంది’

‘అది ఉంటే యిక లేనిదేముంది’

‘జీవితమంతా యిట్లా సాగాలిసిందేనా

‘సాగినన్నాళ్లు!’

‘తరువాత’

‘దేవుడున్నాడు’

‘ఇట్లాంటివాళ్లకు’

★


జామ్-బక్ తో



త్వరితంగా శమనమగును

కాలి వాపులు, వ్రణములు, పుండ్లు, కాల్పులు మరియు విసపు గాయములు, ఏడు రోజులలో శమనమగును. కోతగాయములు, పగుళ్లు, లేక కాట్లు మూడు రోజులలో మానిపోవును. ఎగ్జిమా మరియు తలగజ్జి తటుజం రహితమగును... మీరు జామ్-బక్ తో నివారించుకోగలరు — చర్మ వ్యాధులకు సకలగుణకరమైన ఔషధము. ఇందు జంతు క్రొవ్వులుగాని నూనెలుగాని లేవని గ్యారంటీ చేయబడినది

Zam·Buk

జామ్-బక్

మూలికా బామ్




జామ్-బక్ హెర్బుగాలేని ఔషధ క్రీమును వాడి చూడుడు... ఒక్కదానియందే చర్మ చికిత్స సౌందర్యమూ గలిగించు గుణములు గలది

మందుల వ్యాపారులందరివద్దను దొరకును.

సి. ఇ. ఫుల్ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

సోల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ, 88, సైనప్పనాయకన్ వీధి, మద్రాసు-8



కలవరపడు స్త్రీలకు



"కుమారి" మాత్రలు మరువకండి. మీ ఆరోగ్యం రక్షించును. చింతఅనవసరం

వెల (సాదా) రు. 3/-

(స్పెషల్) రు. 5/-

(ఎక్స్ట్రా స్పెషల్) 8/-

పోస్టేజిప్యాకింగు ప్రత్యేకం

Mrs. P. Devee, F.D.S. (AP) Calcutta-40.

Stockists :—(1) Indo Medical Supplies, 3. Pauliappan St., G. T. Madras;

(2) L. M. Mukerji & Sons Ltd., 167, Dharamtola St., Cal—13.



విద్యార్థుల విజయ విధానము.

పరీక్షలలో విజయము సాధించు విద్యార్థులందరును, వారి తలిదండ్రులును, ఉపాధ్యాయులును, చదివి తీరవలసిన పుస్తకము వెల రు. 2/- పుస్తక విక్రేతలకును గ్రంథాలయములకును మామూలు కమిషను యివ్వబడును. వివరములకు: శ్రీ గట్టుపల్లి వెంకట వరసింహారావు, కనిగిరి, నెల్లూరుజిల్లా.